బీజేపీ పాలనలో న్యాయం జరగలేదు

ఎదులాపురం,మే 22 : గడిచిన పదేండ్ల బీజేపీ పాలనలో ఏ వర్గానికి కూడా న్యాయం జరగలేదని సీపీఎం నాయకుడు లంకా రాఘవులు అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని సీపీఎం పార్టీ కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎన్నికల విధానం ఇతరత్రా అంశాలపై కార్యకర్తలతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికలు, సీపీఎం పాత్ర అంశాలపై కార్యకర్తలకు శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు బండి దత్తాత్రి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో 5,88,332 ప్యాకెట్ల పత్తి విత్తనాలు

ఎదులాపురం, మే 22 : ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ మండలాల్లో 245 మంది విత్తనాల డీలర్ల వద్ద 5,88,332 ప్యాకెట్ల పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రైతులు విత్తన లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. విత్తనాలపై ఎలాంటి సందేహాలు నివృత్తికి, విత్తన ఎంపికపై సలహాలు సూచనలకు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్ 8074812429, 9392779149కు సంప్రదించాలని ఆయన సూచించారు.

నిలకడగా డాక్టర్ కళ్యాణ్‌రెడ్డి ఆరోగ్యం

ఎదులాపురం, మే 22 : ఆదిలాబాద్ రిమ్స్ రేడియాలజిస్ట్ విభాగంలో పని చేస్తున్న డాక్టర్ కళ్యాణ్‌రెడ్డి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. బుధవారం విధులు నిర్వర్తిస్తుండగా ఒకసారిగా డాక్టర్ కళ్యాణ్‌రెడ్డికి చాతిలో నొప్పి రావడంతో వెంటనే రిమ్స్‌లో వైద్యులు వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స చేసి పట్టణంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. దీంతో వైద్యులు చికిత్స అందించి ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. కళ్యాణ్‌రెడ్డిని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రంగినేని మనిషా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, పట్టణానికి చెందిన ప్రముఖులు పరామర్శించారు.

నిలిచిన విద్యుత్ సరఫరా

బోథ్, మే 22 : మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధవారం మూడున్నర గంటల ప్రాంతంలో ఈదురుగాలులతో కూడిన వర్షంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇచ్చోడ, 132/33 కేవీ సబ్ స్టేషన్ నుంచి బోథ్, పొచ్చెర, సోనాల సబ్ స్టేషన్లకు సరఫరా అందిస్తున్న 33 కేవీ లైన్లు లోపం ఏర్పడడంతో సరఫరా నిలిచిపోయింది. అక్కడక్కడ తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సిబ్బంది రాత్రి 8 గంటలకు సరఫరాను పునరుద్ధరించారు.

దొంగను పట్టుకున్న గ్రామస్తులు

భైంసాటౌన్, మే 22 : భైంసా మండలం ఖత్‌గాం గ్రామ శివారులోని పంట పొలాల్లో మంగళవారం అర్ధరాత్రి గ్రామస్తులు దొంగను పట్టుకున్నారు. పంట పొలాల్లో కేబుల్ వైర్లు, సోలార్ బ్యాటరీలను దొంగలిస్తుండగా కొందరు గమనించి గ్రామస్తులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న గ్రామస్తులు దొంగను పట్టుకొని ప్రశ్నించారు. పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అతడిని రూరల్ పోలీసులకు అప్పగించారు.

PUBLIC NOTICE

All the general public here by informed that **Mr. Ulli Ravi Kumar S/o Sudharshan, Occ: Business, R/o H.no. 23-59, Shanthinagar Khanapur, Dist. Nirmal, Telangana State** intended to deposit his title deeds of the over the property of the house no. 23-59/2, admeasuring 32 x20 = 640 Sq. feet = 71.11 Sq. yards = 59.45 Sq. meters situated at Khanapur, under limits of municipality Khanapur, Dist. Nirmal, Telangana State which is bounded by East: house of Padakanti Mallaiah, West house of Ulli Rajashekar (23-59/1), North: 8 wide common way, South house of Dasarwar Padmavathi. At present **Sri. Ulli Ravi Kumar S/o Sudharshan** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
Shastrinagar, South Nirmal,
Dist. Nirmal 504106, Cell:9959298938

వైభవంగా ఎల్లమ్మ తల్లి పూజలు

భీంపూర్, మే 22 : అర్లి(టీ) గ్రామంలో బుధవారం రేణుకా ఎల్లమ్మ తల్లి మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. హోమం నిర్వహించారు. గ్రామాలు పాడి పంటలతో వర్ధిల్లాలని అమ్మ వారిని ప్రార్థించారు. అర్లి సహా పరిసర గ్రామాల భక్తులు తరలివచ్చారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.

NT-327722-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

● నిర్మల్ అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

ఖానాపూర్ రూరల్: సూర్జాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న నిర్మల్ అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

ఖానాపూర్ రూరల్, మే 22: ఖానాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని సూర్జాపూర్, బాదనకుర్తి, ఖానాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ధాన్యంలో తేమ శాతంను చూశారు. వర్షం భారీన పడకుండా రైతులకు కేంద్రం నిర్వాహకులు పాలీథిన్ కవర్లు అందజేయలన్నారు. ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేసేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ మామిడి శివ కుమార్, ఆర్ఐ రాజేశ్వర్ ఉన్నారు.

భాగ్యరెడ్డి వర్మ జయంతి

నిర్మల్ టౌన్, మే 22 : నిర్మల్‌లోని కలెక్టరేట్‌లో భాగ్యరెడ్డి వర్మ 136 జయంతి వేడుకలు బుధవారం అధికారికంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ భాగ్యరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భాగ్యరెడి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి రాజేశ్వర్ గౌడ్, అధికారులు మనోహర్, లత, గంగాధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి

గుండాలలో కెనల్ పూడికతీత పనులు పరిశీలిస్తున్న డీఆర్డీవో సాయన్న

నార్నూర్, మే 22 : ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు 100 రోజుల పని కల్పించి, కూలీల సంఖ్యను పెంచాలని డీఆర్డీవో సాయన్న సిబ్బందికి సూచించారు. బుధవారం గుండాల గ్రామాన్ని ఎంపీడీవో జవహర్‌లాల్‌తో కలిసి సందర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు పనులను పర్యవేక్షించాలని సూచించారు. పని చేయకుండానే కూలీల హాజరు వేస్తున్నట్లు దృష్టికి వస్తుందన్నారు. అవకతవకలకు పాల్పడినట్లు దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూలీలకు సకాలంలో డబ్బులు వచ్చేలా చూడాలన్నారు. ప్రతి నర్సరీల్లో నిర్దేశించిన లక్ష్యం మేర మొక్కలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పనులకు వచ్చే కూలీల హాజరు మాత్రమే వేయాలని సూచించారు. ఆయన వెంట ఈసీ రాథోడ్ సురేందర్, టెక్నికల్ అసిస్టెంట్ జాదవ్ కైలాస్ ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభ్యున్నతి సాధించాలి

మహిళా సంఘం సభ్యులు అన్నిరంగాల్లో అభ్యున్నతి సాధించాలని డీఆర్డీవో సాయన్న సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో గాదిగూడ, నార్నూర్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన డీఆర్డీవో, ఏపీడీ నిలేశ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాల ద్వారా ఇచ్చిన రుణాలు మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహించాలన్నారు. తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. పలు అంశాలపై వీవో, వీవోఏ, సీసీలకు నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జవహర్‌లాల్, డీపీఎంలు హేమలత, శోభ, శోభారాణి, నరేందర్, సుగంధ, డీఎంజీ రాజేందర్, సీసీలు సంతో, కిషన్, సత్యశీల, శ్రీరామ్, రేవయ్య, తుకారాం, నాందేవ్, అంబారావ్, సిబ్బంది పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

నిర్మల్ టౌన్, మే 22 : వరి దొడ్డు రకానికి కూడా 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం నాయకుడు నూతన్ కుమార్ అన్నారు. బుధవారం నిర్మల్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరి ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని ప్రకటించి నేడు అది సన్నపు వడ్లకు మాత్రమే అని ప్రకటించడం సరికాదన్నారు. ఆరు నెలలు కూడా పూర్తికాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, తిరుపతి, జిల్లా కమిటీ సభ్యులు చందుల సాయికిరణ్ పాల్గొన్నారు.

బదిలీ అయిన స్థానాల్లో రిలీవ్ చేయాలి

మాట్లాడుతున్న పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్వతి సత్యనారాయణ

ఎదులాపురం, మే 22 : గత సంవత్సరంలో బదిలీ అయిన ఉపాధ్యాయులను జూన్ 12వ తేదీలోగా వారి, వారి బదిలీ అయిన స్థానాల్లో రిలీవ్ చేయాలని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్వతి సత్యనారాయణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. జీవో నంబర్ 317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. సమావేశంలో పీఆర్టీవో జిల్లా అధ్యక్షుడు నూర్‌సింగ్, సభ్యులు ఆర్ మోహన్‌సింగ్, రవీందర్ పాల్గొన్నారు.

హక్కుల సాధనే లక్ష్యంగా సీఐటీయూ

సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

ఎదులాపురం, మే 22 : కార్మికుల హక్కుల సాధనే లక్ష్యంగా సీఐటీయూ నిరంతరం పోరాడుతుందని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని జిల్లా కార్యాలయంలో సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు పర్స సత్యనారాయణ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బండి దత్తాత్రి, సీఐటీయూ కోశాధికారి సునీత, జిల్లా ఉపాధ్యక్షుడు అగ్గిమల్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో అక్షయ్ ప్రతిభ

పతకాలు అందుకుంటున్న అక్షయ్

నిర్మల్ అర్బన్, మే 22 : నిర్మల్ పట్టణంలోని ఈద్గాం కాలనీకి చెందిన ద్యావర్ సులోచన-సోమేశ్ దంపతుల కుమారుడు అక్షయ్ గోవా ఇంటర్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ -2024 పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చాడు. 30 సంవత్సరాల పెంసే, కుర్గి పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించి బంగ్లాదేశ్‌కు చెందిన ప్రపంచ కరాటే అసోసియేషన్ మాస్టర్ రాణా చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు. ఆయనను పలువురు అభినందించారు.

కంపోస్ట్ షెడ్డులో ఎరువులు తయారు చేయాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో భాస్కర్

ఇంద్రవెల్లి, మే 22 : కంపోస్ట్ షెడ్డులో ఎరువులు తయారు చేయాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజీఎస్ ద్వారా జాబ్‌కార్డు పొందిన ప్రతి కూలీకి పనులు కల్పించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన నర్సరీల్లో అన్ని రకాల మొక్కలు పెంచాలన్నారు. రానున్న వానకాలాన్ని బట్టి హరితహారం కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కంపోస్ట్ షెడ్డులో తడి,పొడి చెత్తతో ఎరువులు తయారు చేసి గ్రామ పంచాయతీని ఆర్థికంగా అభివృద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో జీవన్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

అంబకంటితండాలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో రహీం

కుంటాల, మే 22: గ్రామాల్లో ప్రతి రోజూ పారిశుధ్య పనులు కొనసాగించాలని, ఏఏపీసీ పనులు గడువులోగా పూర్తి చేయాలని ఎంపీడీవో రహీం అధికారులకు సూచించారు. మండలంలోని అంబకంటి, అంబకంటి తండాలో పారిశుధ్య పనులు, సెగ్రిగేషన్ షెడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శులు సతీశ్, ఉత్తమ్ ఉన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీవో శ్రీనివాస్ గౌడ్

నర్సాపూర్(జీ), మే 22: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఎంపీవో శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో నర్సరీని పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి వీణారెడ్డి ఉన్నారు.

కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలి

కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగిస్తున్న గ్రామస్తులు

ఇంద్రవెల్లి, మే 22: ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని హీరాపూర్‌లో కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బుధవారం హీరాపూర్ గ్రామంలోని మినీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. మినీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు బదులు కొత్తది పెద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్‌ను అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నేడు బుద్ధ పౌర్ణమి వేడుకలు

కరపత్రాలు విడుదల చేస్తున్న అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు భీంరావ్ వాగ్మారే

ఎదులాపురం, మే 22 : ఆదిలాబాద్‌లోని డైట్ గ్రౌండ్‌లో గురువారం సాయంత్రం బుద్ధ జయంతి వైశాఖ పౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు భీంరావ్ వాగ్మారే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో బుద్ధ పౌర్ణమి జయంతికి సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయంత్రం 7 గంటలకు బుద్ధ వందన, 7.30 గంటలకు లైట్ ఆఫ్ దీస్కై వీత్ స్కై లాంతరు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి బౌద్ధ ఉపాసక, ఉపాసికలు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ వాది జిల్లా అధ్యక్షుడు మహేశ్ శిందే, ఉపాధ్యక్షుడు పాపయ్యపవార్, ప్రధాన కార్యదర్శి ఆకాశ్‌పాయక్‌రావు, ఈసీ సభ్యుడు కళ్యాణ్ పాల్గొన్నారు.

ఎదులాపురం, మే 22 : భారతీయ బౌద్ధమహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం 2567వ బుద్ధ జయంతి వైశాఖ పౌర్ణిమ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉత్తర తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞాకుమార్ తెలిపారు. బుధవారం కైలాస్‌నగర్‌లోని బుద్ధవిహార్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్‌లోని అంబేద్కర్‌చౌక్‌లో నిర్వహించే బుద్ధ జయంతి కార్యక్రమానికి ముంబాయి నుంచి బంతీజీలు వస్తున్నందున బౌద్ధ ఉపాసకులు, ఉపాసికులు హాజరుకావాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు విఠల్, ప్రధాన కార్యదర్శి దయానంద్, మాజీ జిల్లా అధ్యక్షుడు దయానంద్‌కాంబ్లే, సభ్యులు కాంతారావు, మహిళా విభాగం సభ్యులు కృషివర్తలాండ్గే, బేబిబాయి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

పక్షిప్రేమికుడికి రాష్ట్రస్థాయి అవార్డు

బోథ్, మే 22 : బోథ్‌కు చెందిన పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేశ్‌కు రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది. బుధవారం అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక అధ్యక్షుడు పురుషోత్తం వెంకటేశ్‌కు అవార్డు, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ వెంకటేశ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు పర్యావరణం, ప్రకృతిపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. గ్రామాల్లో పక్షుల కోసం బర్డ్ ఫీడర్లు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు, పట్టణవాసులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న జక్కుల వెంకటేశ్

అధ్యక్ష పదవిని మినహాయించి కమిటీని రద్దు

ఎదులాపురం, మే 22 : ఐఎన్టీయూసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్ష యువజన విభాగం అధ్యక్షుడి పదవిని మినహాయించి మిగిలిన కమిటీని రద్దు చేసినట్లు యూనియన్ జిల్లా అధ్యక్షుడు మునిగెల నర్సింగ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాజీ ఉపాధ్యక్షుడు మల్లయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎన్టీయూసీ పేరిట ఉన్న వాట్సాప్ గ్రూపులను తొలగించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా కమిటీకి సమాచారం లేకుండా రెండు గ్రూపులుగా ప్రచారం చేస్తున్నారని, దీని ద్వారా నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. వెంటనే గ్రూపులను తొలగించాలని లేనిపక్షంలో చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పచ్చిరొట్టతో ప్రయోజనం అధికం

దిలావర్‌పూర్, మే 22 : రైతులు విధిగా తమ పంట పోలాల్లో జీలుగ విత్తనాలు చల్లుకుంటే(పచ్చిరొట్టతో) అధికం ప్రయోజనం కలుగుతుందని మండల వ్యవసాయాధికారి స్రవంతి అన్నారు. బుధవారం దిలావర్‌పూర్, బన్సపల్లి సహకార సంఘంలో జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 కిలోల జీలుగ విత్తనాల బ్యాగు ధర రూ.1116 ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు శ్రీ విద్య, శ్రీవాణి, సహకార సంఘం సీఈవో సుకుమార్, రైతులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఎదులాపురం,మే 22 : తల్లిదండ్రుల కలలను సాకారం చేసేలా విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు రాజేశ్వర్ సూచించారు. ఆదిలాబాద్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో తెలంగాణ ఆర్యవైశ్య టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలిసెట్ ప్రవేశ పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేయగా బుధవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ గతంలో శిబిరంలో శిక్షణ తీసుకున్న వారు మంచి ఫలితాలు సాధించారన్నారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రసాద్, హరీశ్, సుభాష్, భాస్కర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో గ్రాండ్ హెల్త్ చాలెంజ్

భైంసా, మే 22: భైంసాలోని ఆర్టీసీ డిపోలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రాండ్ హెల్త్ చాలెంజ్ 2.0ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రీజినల్ మేనేజర్ సోలోమన్ రాజ్ ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజియన్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, కిరణ్‌కుమార్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

పెర్సపేన్‌కు ఆదివాసీల సంప్రదాయ పూజలు

నార్నూర్, మే 22 : నార్నూర్ మండలం ఖైరదాట్వ గ్రామంలో పెర్సపేన్‌కు బుధవారం ఆదివాసీలు సంప్రదాయ పూజలు నిర్వహించారు. పెర్సపేన్‌ను వీధుల్లో ఊరేగించారు. 23 మంది కొత్త కోడళ్ల బేటి కార్యక్రమం నిర్వహించారు. వారి ఆచారం ప్రకారం పూజలు చేశారు. గ్రామ పాలిమేరలో మూడు రోజులుగా సంప్రదాయ పూజలు నిర్వహించామని గ్రామపెద్దలు తెలిపారు. కార్యక్రమంలో కటోడ నీలాషావ్, బొజ్జుపటేల్, నారంజీరావ్, తుకారాం, భగవంత్‌రావ్, పెందోర్ వంశస్తులు పాల్గొన్నారు.

కమిషనర్ తీరుతో కౌన్సిలర్ పదవికి రాజీనామా

ఖానాపూర్, మే 22 : ఖానాపూర్ మున్సిపాలిటీలో రోడ్లపై జరుగుతున్న అక్రమణలపై మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడంతో కౌన్సిలర్ పదవికి తను రాజీనామా చేసినట్లు ఆఫ్రిన్ బేగం ప్రకటించిన విషయం తెలిసిందే. బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఆరోవార్డు పరిధిలో అక్రమణలపై కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాడని అన్నారు. తన రాజీనామా పత్రాన్ని కలెక్టర్‌కు సైతం అందించనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు తనతో పాటు చైర్మన్ రాజుర సత్యం ఎంతగానో కృషి చేసినట్లు వివరించారు.

నకిలీ విత్తనాలు విక్రయించొద్దు

ఖానాపూర్ రూరల్, మే 22: తర్లపాడు గ్రామంలో ఏఈవో మనిషా ఆధ్వర్యంలో నకిలీ విత్తనాల విక్రయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విత్తనాలను విక్రయించేటప్పుడు బిల్లులు తీసుకోవాలన్నారు. అనుమానం వస్తే అధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగాల భర్తీలో అక్రమాలపై విచారణ చేయాలి

నిర్మల్ టౌన్, మే 22: భైంసా మున్సిపాలిటీల్లో 2022 నుంచి కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేసిన ఉద్యోగాల్లో భారీగా అక్రమా